

చిక్కుముడి

ఇచ్ఛాపురపు రామచంద్రం

సీతాలు మనసు చివుక్కుమంది.

ఎదలో యాత ముల్లుగుచ్చుతున్నట్లుంది

గుండెలు భగ భగ మండిపోయాయ్.

అయినా—

ఉక్రోషాన్నంతటినీ ఉగ్గబట్టుకుంది.

నారయ్యకీ పింగికీ హారతిచ్చింది.

పసుపు బట్టలలోని ఆ జంటను లోపలికి నడిపించింది.

నడిపిస్తూ—

సీతాలు పింగిని ఆపాదమస్తకం పరికించింది

ఒక్క చూపులో— కీలకం తెలుసుకుంది.

పింగి పింగారమంతా ఎక్కడ దాగుందో యిట్టే పట్టేసింది సీతాలు

ఒక్కక్షణం— అసూయపడింది.

ఆ కొప్పు-చక్కదనాల పుట్ట ఆ అందమయిన కొప్పులో-నారయ్యలాటి మొగాళ్లనెందరినయినా ముడుచుకోగలదు పింగి. అందమంతా ఆ కొప్పులోనే. ముఖంలో ఏమీ కళాలేదు, కాంతీలేదు.

సీతాలు తెలివితక్కువదా?

కానేకాదు.

బ్రతుకుతెరువు బాగా తెలిసిన మనిషి. అందుకే-ఏ మాత్రం అల్లరిచేయకుండా -యిటూ తిప్పుకుంటున్నాడు.

అది-సీతాలుకి కొండంతబలమిచ్చింది.

ఆమె ఆశలను పురెక్కించింది.

పిట్ట యింక వలలోంచి ఎగిరిపోలేదులే అని ధైర్యం చెప్పుకుంది తనకుతానే సీతాలు.

మళ్ళీ జాలిపడింది సీతాలు - మొగుడిమీద

సీతాలు జాలి మొగుడిమీదేకాదు-ప్రతి

మగ మహారాజుల మోజు ఎప్పుడు ఏ వైపు మొగ్గుతుందో? కీలెరిగి వాత పెట్టడం మహారాణులకు తెలిసుంటే రాజరికం రాళ్ల పాలు గాకుండా వుండేదేమో? కనీసం ఆపద్బాంధవుడు ేదు కొండలవాడు పూనినట్లు నటించడం నేర్చివున్నా మగ మహారాజుల మోజులు మట్టిలో కలసిపోయేవేమో?

ఏడుపులూ, పెడబొబ్బలూ పెట్టకుండా — కళ్ళనిండా కపటప్రేమ నింపుకుంది మనసులో ముళ్ళపొదలు రేగుతున్నా - ముఖమంతా నవ్వు చేసుకుని - పింగిని - తన సవతిని - ఆహ్వానించింది పింగిని చూసి అసూయపడింది మొగుణ్ణి చూసి జాలిపడింది.

మరి—నారయ్య?

సీతాలు ముఖంలోకి సూటిగా చూడటానికి సిగ్గుపడుతున్నాడు. చూపులటూ మొగాడిమీదాను.

మొగవాడు గాలిపటం వంటివాడు. ఆడది దారమై పటాన్ని కాపాడుకుంటూ ఉండకపోతే - మోజు తీరగానే - దారం భారమై - సందు చూసుకుని బంధం తెంపేసుకుని - ఎక్కడెక్కడో ఎగిరి - చివరకు ఏ ముళ్ళతుప్ప మీదనో పడి - లేదా - కుళ్ళు కాలువలో దిగి-బ్రతుకంతా బగ్గంపాడుచేసుకుంటాడు మొగాడు. మొగాడు ఒట్టి తెలివితక్కువ గందు



తుమ్మెద. పువ్వు కనిపించడం తడవు - వాలడమేకాని-అందులో తీపి తేనే ఉందో, లేదు విషమేఉందో కనుక్కో-లేనిఅమాయకుడు. ఈ తెలివితక్కు-వతనం - మొగాడి నైజం. దేముడు అన్ని కట్టుబాట్లూ ఆడదానికే పెట్టాడు కానీ మొగాడికేముంది? ఒట్టి గాలివాటం ఏ క్షణానికెటు తిరుగుతుందో?

సరే మొగాడు, నారయ్య అలా చేశాడు. సాటి ఆడదానికి తగుదునమ్మా అంటూ సవతిగా రావడం సింగికెలా మనసుపోయింది? ఆడదాని మీద ఆడదానికే జాలిలేకపోతే మొగాడి కెందుకుంటుంది?

నారయ్యలాటి మొగాడి నీడలో పదికాలాలపాటు పదిలంగా బ్రతకడం ఎంత కష్టం! ఒట్టి నీడవాటం మనిషి ఏ వేళ ఎటువైపు మొగ్గుతాడో ఎవరికెరుక?

* * *

రోజులు గడుస్తున్నాయ్.

బతుకు గురించి—

భవిష్యత్తు గురించి—

ఆలోచనలలో పడవలసివచ్చింది సీతాలుకి

ఇకనుంచి తన గతేమిటని ప్రశ్నించుకుంది.

ఇరకాటంలో చిక్కు-కున్నానా అని చింతించింది.

సీతాలు తీవ్రంగా ఆలోచించింది.

ఏడుమనువుల వరకూ ఆడదానికి అడ్డులేదు ఎటొచ్చీ తను ముగ్గురు బిడ్డలతల్లి. ముప్పయ్యేళ్ళు దాటిన ఆడమనిషి తను అడిగినా - తనను మారుమనువాడే మొగాడెవడు? తనలో ఏముందని? ముగ్గురు బిడ్డలకూ కండలు కరిగించి యిచ్చేసింది ఒంట్లో ఏక్కడా పిడికెడు మాంసంలేదు. ఏం జూసి మనువాడుతాడు తనని ఎవడయినా?

పోనీ ఏ ముసలాడయినా కక్కుర్తి పడబోయినా అటువంటి ముదివగ్గుతో తన బ్రతుకూ పిల్లల బ్రతుకూ తెల్లవారేదెలా? ఎవరికో కన్న బిడ్డలని వాడు సరిగా చూస్తాడని భరోసా ఏమిటి?

అన్నాళ్ళు అన్నేళ్ల నారయ్య గుండెలలో గువ్వలా ఒదిగి బ్రతికింది, చేతనయిన మేరకు - ఏమీ దాచుకోకుండా వాడిని సుఖపెట్టింది ముగ్గురు పిల్లల్ని కని-వంశం నిలిపింది ఆడదానికి కాన్పు పునర్జన్మే మామ చేసిన నిర్వాకానికి మూడుసార్లు మృత్యువుతో హోరాహోరి పోరాడి-పిల్లల్నికంది

అదంతా మరచిపోయి — తన పీకెల మీదకి సవతిని తెచ్చాడు మామ. మామ మీద కోపం తెచ్చుకొని మారుమనువాడినా తన బతుకూ పిల్లల బతుకులూ కుక్కలు చింపిన విస్తరే అవుతుంది

మరేమిటి చెయ్యాలి?

ఎలాగో యీ కాపురమే నిలుపుకోవాలి

చెదిరిపోయిన గూడుని సరిజేసుకోడం మంచిది కాని గూడు వీడి గుట్టలపాలౌడం- అదేం వివేకం? తెలివితేటలతో తననీ పిల్లలనీ కాపాడుకోవాలంతే, మరో తోవ తొక్కనేకూడదు.

"ఏటే సీతాలూ అలాగున్నావ్? నీ కన్నాయం సేశానా?" అడిగాడు నారయ్య ఓనాడు

అప్పటికి వాడు సింగిని తెచ్చుకుని పదిరోజులౌతుంది.

జాణలా నవ్వి - ఏమాత్రం తేలిపోకుండా అంది సీతాలు- "నువ్వేటి సెయ్య గలవ్ మాఁవా? మొగాడివి మనసైన దాన్ని తెచ్చుకున్నావ్ అంతా నా దురదృష్టం దేముడు నాకిలా రాసిపెట్టాడు నువ్వెంత మంచివాడివయినా - నేనంటే నీకెంత మనసయినా-నొసటిరాత తప్పించలేవు కదా?"

"నిజఁవేనే సీతాలూ ఏటో కలలా జరిగిపోయింది నాకు తెలుసు—నీ మనసు ఎన్నపూస అసలు నువ్వు నలుగురిలో ఎన్నదగ్గ మనిషివి నా మనసెరిగి మసులుకుంటున్నావు సింగిని నీ సొంత సెల్లిలిగా చూసుకో ఒకటిమాత్రం గుర్తెట్టుకో

"ఏటి మామా?"

"మనసిప్పి సెప్తున్నాను - మంచి కయినా సెడ్డకయినా మొదటిమాట నీదే నిజంగా అంతే"

"చాలు మామా ఆ మాత్రం చల్లని మాట చాలు నీకు నా మీదా నా పిల్లల మీదా ఆపాటి జాలి ఉంటే అదే పదివేలు"

బయటకు అలా అందేకాని మనసులో అలా అనుకోలేదు సీతాలు మరేమనుకుంది?

ఆ సింగారి ఏదయినా చెప్తే కాదనే

ప లేదు మామా. నీకు దానిమీద ఉన్నది మోజు నామీద ఉన్నది ప్రేమ ప్రేమకంటె మోజుకే ఎక్కువ బలం ఎలాగంటే - నేను విన్న రాజుల కథలలో ఏం జరిగింది? పెద్ద భార్యల గతి ఎప్పుడూ ఏడుపే ముద్దూ మురిపెమూ అంతా చిన్న భార్యకే. నువ్వూ ఆ రాజుల వంటి మొగాడివేకద నువ్వనేకాదు - ఏ మొగాడికయినా-పదేళ్ళు కాపరం చేసిన పెళ్లాంకంటె ఏ పరాయి ఆడదైనా పసందుగానే కనిపిస్తుంది అదీకాక-సింగికి నాకంటె సింగారం ఎక్కువ నాకు తక్కువ నీ బాధ నాకు తెలుసు నువ్వు మా యిద్దరి మధ్యా నలిగిపోతున్నావ్ తొందరగానే నీకి బాధ తప్పించి నాకు ఒక్క రాత్రికే దక్కించుకుంటాను

అలా అనుకుంది సీతాలు.

గుండెలోని గుబులుని రవంత అయినా బయటకు చిందనీయకుండా - పై పెచ్చి - సింగిమీద ఎక్కడలేని ఆపేక్ష వొలకబోస్తూ-తనకని నారయ్య తెచ్చిన కొత్త చీర సింగికి చుట్టబెట్టి - స్వయంగా చేయి పుచ్చుకుని సింగిని నారయ్య గదిలో అప్పగించి వచ్చింది నవ్వుతూ

సింగులూ ముక్కు మీద వేలేసుకున్నారు

సీతాలు ఎటువంటి ఆడదో ఎవరికీ అర్థం కాలేదు చివరకి నారయ్యకీ సింగికీ కూడా సీతాలు చిత్రమైపోయింది

"ఈ వయసులో సవతిపోరు ఎంత కష్టం" అంటూ ఓదార్చ వచ్చిన యిరుగు పొరుగుని "కష్టమేమిటి? మేమిద్దరమూ అప్పాసెల్లెళ్ళలా కలసిమెలసి సుకంగా ఉన్నాం" అని విదిలించి పారేసింది సీతాలు వాళ్లు తెల్లముఖాలు వేసి వెళ్ళిపోయారు నిజమే సవతిని నెత్తికెక్కించుకునే ఆడదెవర్తె ఉంటుంది?

సీతాలు తెలివితక్కువ ఆడదా?

కాదు

సీతాలుకి బతకడం తెలీదా?

తెలుసు బాగా తెలుసు.

ఒక డాక్టరు, కారు మెకానిక్కు తమ తమ వృత్తులోని కష్టాల్ని గూర్చి మాట్లాడుకుంటున్నారు

"నా వృత్తి కష్టభూయిష్టమైంది" అన్నాడు కారు మెకానిక్కు "ప్రపంచాది నుంచీ మానవ శరీరంలోని యంత్రాంగంలో ఎలాటి మార్పూలేదు కాని కార్లు ఎన్ని మోడల్స్ ఉన్నవో, ఎప్పటికప్పుడు వాటి మెకానిజమ్‌లో ఎన్ని మార్పులు చేయబడుతున్నవో - వాటిని గూర్చి తెలుసుకొని మరామ్మతులు చేయటం ఎంత కష్టమో ఆలోచించండి!

మరి?

బతుకుని భద్రపరచుకోడానికే సీతాలు తాపత్రయం అంతా

ముల్లుని ముల్లుతోనే తియ్యాలి

ఎవరికీ చేదూ చెడూ కాకుండా బ్రతుకు బాగు చేసుకోవాలి

ముఖ్యంగా - నారయ్య మనసు విరిగి పోకూడదు

అవకాశం కోసం ఎదురుచూస్తూంది సీతాలు - కాటు వెయ్యడానికి పడగవిప్పి సిద్ధంగా ఉన్న త్రాచుపాములా

అదనెరిగి మట్టు పెట్టాలి కీళెరిగి వాత పెట్టాలి దేనికయినా నిదానం ప్రధానం- ఇది సీతాలు తత్వం

ఆసుకున్న సమయం రానే వచ్చింది.

రెండు రోజుల నుంచీ పింగి వొంట్లో నలతగా ఉంది. ఒళ్ళు వెచ్చబారింది

నారయ్య తల్లడిల్లి పోతున్నాడు గచ్చాకు పుచ్చాకు మందులు వాడినా జ్వరం జారలేదు కొంచమయినా

పింగి ముద్ద ముట్టలేదు

అందుకని నారయ్య ముట్టలేదు

అందుకని సీతాలూ ఎంగిలి పడలేదు

ఎంగిలి పడని సీతాలు-ఎంకటేశ్వర్లుని విడచి రావడం లేదు

ఎప్పుడు చూసినా ఎంకటేశ్వర్లు పటం ముందే?

"నాకేటి సాఁ శేతా సీఁ బెలగా అన్నాడు.

దిగులుగా చూసింది సీతాలు మామ వంక

"సింగికి జ్వరం తగ్గుతుందా? మళ్ళీ మనిషౌతుందా?"

"అవుతాద మామా! ఎంకన్న అలాగే చెప్పారు"

"ఎంకన్న చెప్పాడా? ఏటి సెప్పాడే?" సీతాలు భుజాలు పట్టి కుదుపుతూ ఆత్రుతగా అడిగాడు నారయ్య

"ఊఁ " మూలిగింది సీతాలు

ఒక్కసారిగా కళ్ళు ఎర్రబడి పోయాయ్.

మనిషి అటూ-ఇటూ ఊగ సాగింది.

ఒక్కసారి గట్టిగా అరిచింది

నారయ్యకి అర్ధమై పోయింది—సీతాలు మీద ఎంకన్న వాలాడని పరుగెత్తుకు వెళ్ళి నలుగురినీ పోగేసుకొచ్చాడు

నలుగురి ముఖాలూ చూసి మళ్ళీ హుంకరించింది.

అందరి కళ్లూ సీతాలు మీదే ఉన్నాయి

"సింగికి జ్వరం తగ్గించు సామీ! ఏడుకొండల సామీ ఎంకన్నా నా సింగిని కాపాడు నీకేటి కావాలంటే అదే యిస్తాను" ప్రార్ధించాడు నారయ్య



"ఊఁ తగ్గిస్తాను నీ సింగిని కాపాడతాను . మరి "

వెనక్కి విరుచుకు పడిపోయింది సీతాలు అంటే—ఎంకన్న వదిలి పెట్టేసేదన్న మాట. ఇది నలుగురికీ తెలుసు. ప్రశ్నలడగదల్చుకున్న వారికి ఆశాభంగం అయింది.

రెండు క్షణాలలో సీతాలు కళ్లు తెరిచింది

అలవాటుగా ఎంకన్న ఫొటో తెచ్చి అందించాడు నారయ్య.

దాన్ని గుండెల కదుముకుంపి సీతాలు

"సీతాలూ! దేముదేటి సెప్పాడు?"

అందరూ ఆమె ఏం చెప్తుందో అని ఎదురు చూస్తున్నారు.

ఆమె—చెప్పలేనట్లు తల పంకించింది

"పరవాలేదు. సెప్పు దేముదేటడిగాడు? కొండ మీద కోతినయినా తెచ్చి ముడుపు సెల్లిత్తాను."

"ఎలా చెప్పేది మామా నాకు నోరు రావడం లేదు కోరరాని కోరిక కోరాడు ఏడు కొండలు "

"సెప్పు-సెప్పు అదేదైనా పరవా లేదు బేగి సెప్పు "

"దేముడికి కూడా మోజయింది మామా! చిన్నదన్న కనికారమైనా లేకుండా

సింగి సిగ అడిగాడు. నేనెలాగూ పెద్ద దాన్నయి పోయాను ...నా సిగ తీసుకో అన్నాను అంతకీ. ససేమిరా—సింగి కొప్పే కావాలన్నాడు ఎంకన్న. ఎంత మొత్తుకున్నా యినలేదు. చిన్నదాని బతుకులో సింగారమంతా పొయ్యకని వేడుకున్నా కరగలేదు. సిగ యివ్వకపోతే సింగినే తీసుకు పోతానన్నాడు. రేపు తెల్లవారేలోగా సింగి సిగ ...'' ఇక చెప్పలేక పోయినట్లు ఊరుకుంది సీతాలు.

ఆలోచనలో పడ్డాడు నారయ్య.

కొంచం సేపు అయ్యాక మెల్లగా అంది సీతాలు. ''దాని బతుకులో బుగ్గి పొయ్యాకంటే యినలేదు ఎంకన్న. తన మోజు తీర్చకపోతే ఊరూ వాడా ఏకం చేసి సాగరంలో ముంచేత్తేస్తానని బెదిరించాడు.''

అందరూ తుళ్ళి పడ్డారు.

గుమిగూడిన నలుగురూ బెదిరి పోయారు.

సింగికి మతి పోయింది

నారయ్య దిక్కులు చూస్తున్నాడు.

సీతాలు [illegible] సిగెత్తి నట్లు ఊగి పోయింది.

''దేముడి మోజు తీర్చి—ఊరుని కాపాడకోవలసిందే! ఇందులో ఆలోచించడానికేమీ లేదు. ఎంకన్న మోజు తీర్చవలసిందే!''

నీరు కారి పోతూ నిల్చున్నాడు నారయ్య.

బొట-బొట కన్నీరు కారుస్తూంది సీతాలు.

సింగి లబో దిబోమని కొట్టుకుంటున్నా వినలేదు ప్రజలు.

నలుగురూ కలసి సింగిని పట్టుకున్నారు స్నానం చేయించారు. పసుపు పూశారు. కొత్త కోక చుట్టబెట్టారు.

బలవంతాన నడిపించుకు వెళ్తూంటే - నారయ్య ఏమీ అనలేక-ఇంకేమీ చెయ్యలేక వాళ్ళ వెంట తనూ కదిలాడు అందరికీ భయమే మరి ఎంకన్నంటే.

నారయ్య వెంట తనూ కదిలింది—సీతాలు.

సింగిని—ఎంకన్న గుడిలోకి తీసుకెళ్ళారు.

ఎంకన్న పాదాలకు మొక్కించారు.

తాము లెంపలేసుకున్నారు.

రావిచెట్టు నీడ—

రాతిబొమ్మ చెంత—

నల్ల త్రాచులవంటి జడపాయలు ...

జాలిగా నేల మీద నీడలా పరచుకుంటూంది సింగి శిఖ.

నిశ్చేష్టుడై మిగిలిపోయాడు నారయ్య.

సింగి తల నీలాలు-సీతాలు ఏరింది.

''ఎంకన్నా! నీ మేలు మరచిపో

నా కాపురం నిలబెట్టిన దేముడివి నువ్వు.

దణ్ణం పెడుతూ విజేతలా నవ్వింది సీతాలు.

ఆమెకు తెలుసు—శిగ లేని సింగిని చూసి దేముడూ మోజు పడడు. మనిషీ మోజు పడడు.

నారయ్య సంగతి ఆమెకు తెలుసు

ఇక సీతాలుకే దిగులూ లేదు.